సిద్దిపేట కమాన్ : బతుకమ్మను ఎత్తుకున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజులారాజనర్సు

సిద్దిపేట లాల్ కమాన్ కింద బతుకమ్మలతో మహిళలు

భారత్‌నగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు

సిద్దిపేట కోమటి చెరువు నెక్లెస్ రోడ్డుపై బతుకమ్మ ఆడుతున్న మహిళలు

## చిత్తూచిత్తూల బొమ్మ
# శివునీ ముద్దుల గుమ్మ

- వాడవాడలా మార్మోగిన బతుకమ్మ పాటలు
- జిల్లాలో సంబురంగా అట్ల బతుకమ్మ

బతుకమ్మతో చిన్నారి

సిద్దిపేట కమాన్, అక్టోబర్ 18 : బతుకమ్మ పండుగ సంబురాలు అంబరాన్నంటుతున్నాయి. పట్టణంలోని ప్రతివార్డులో ప్రధాన కూడళ్లలో బతుకమ్మలు పెట్టి ఆడి పాడుతున్నారు. చిత్తూ చిత్తూల బొమ్మ శివునీ ముద్దుల గుమ్మ అంటూ తీరొక్క పాటలు పాడుతూ సంతోషంగా మహిళలు ఆడుకుంటున్నారు. బుధవారం ఐదో రోజు అట్ల బతుకమ్మ సంబురాలు జరిగాయి. 39వ వార్డులో కౌన్సిలర్ దీప్తీనాగరాజు ఆధ్వర్యంలో చేపట్టిన బతుకమ్మ సంబురాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజూలరాజనర్సు పాల్గొన్నారు. పట్టణ శివార్లలోని కోమటి చెరువు, ఎర్రచెరువు, చింతల్‌చెరువుల్లో బతుకమ్మలు వేశారు. ఒకరికొకరు వాయినాలు ఇచ్చుకున్నారు.

**ప్రతిభ జూనియర్ కళాశాలలో..**

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 18 : బతుకమ్మ పండుగ వేడుకలు సిద్దిపేట ప్రతిభ జూనియర్ కళాశాలలో బుధవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రభాకరాచారి మట్లాడుతూ.. తెలంగాణలో చారిత్రాత్మకమైన పండుగ బతుకమ్మ అని అన్నారు. కాకతీయుల కాలంలో జరిగిన ఒక యదార్థ గాథ ఆధారంగా ఈ పండుగ ఆచరణలోకి వచ్చిందని తెలిపారు.

బురుజు దగ్గర బతుకమ్మలతో మహిళలు

కోమటి చెరువు వద్ద బతుకమ్మలతో మహిళలు

కోమటి చెరువులో బతుకమ్మలను నిమజ్జనం చేస్తున్న మహిళలు

# బీఆర్ఎస్ మేనిఫెస్టో బాగుంది

- అగ్రవర్ణాలకు గురుకులాలు ఏర్పాటు నిర్ణయం హర్షణీయం
- గురుకుల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 18 : సీఎం కేసీఆర్ ఎన్నికలు మేనిఫెస్టోలో అగ్రవర్ణ పేద బిడ్డలు, అనాథ పిల్లలకు నిజమైన విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో ప్రతి నియోజకవర్గానికి ఒక గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేస్తామని చెప్పడాన్ని స్వాగతిస్తున్నామని తెలంగాణ గురుకుల పాటశాలల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నర్సింహులు అన్నారు. సీఎం కేసీఆర్ నిర్ణయంపై హర్షం వ్యక్తం చేస్తూ సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో బుధవారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలలో 12వ తరగతి పూర్తి చేసిన విద్యార్థుల కోసం డిగ్రీ కళాశాలలుగా అప్‌డేట్ చేస్తామని సీఎం కేసీఆర్ ప్రకటించారని, దీంతో చాలామంది పేద విద్యార్థులకు మేలు చేరుకూతుందన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కేవలం 200 గురుకులాలు మత్రమే ఉండేవి అని.. నేడు తెలంగాణలోనే వెయ్యి గురుకులాలు ప్రభుత్వం ఏర్పాటు చేసి నాణ్యమైన విద్యతోపాటు సన్నబియ్యంతో భోజ నం పెడుతున్నారని కొనియాడారు. గురుకుల పాఠశాలలో చదివి ఎంతో మంది ఐఏఎస్, ఐపీఎస్, డాక్టర్లుగా ఎంపికయ్యారన్నారు. సీఎం కేసీఆర్ రూపొందించిన ఎన్నికలు మేనిఫెస్టో బాగుందని చెప్పారు. కార్యక్రమంలో వెంకటేశ్వర్లు, దేవయ్య, నర్సింగ్ రావు, కవిత, స్వరూప, లలిత, స్వప్న, ఎల్లయ్య, నాగులు, బాబు, మహేందర్ ఉన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహులు

# గోల్కొండను సందర్శించిన ఎన్‌సీసీ కెడెట్లు

*-గజ్వేల్‌లో బతుకమ్మ ఆడిన ఇతర రాష్ట్రాల మహిళా ఎన్‌సీసీ కెడెట్లు*

గజ్వేల్ అర్బన్, అక్టోబర్ 18 : గజ్వేల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కొనసాగుతున్న జాతీయ ఎన్‌సీసీ క్యాంపులో భాగంగా వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన ఎన్‌సీసీ కెడెట్లు బుధవారం హైదరాబాద్‌లోని గోల్కొండ, ఆర్ట్ గ్యాలరీలను సందర్శించినట్లు క్యాంపు శిక్షణాధికారి లెఫ్టినెంట్ పినాకి తెలిపారు. మహిళా కెడెట్లు గజ్వేల్ పాండవుల చెరువు వద్ద బతుకమ్మ పండుగ సంబరాల్లో పాల్గొని బతుకమ్మ ఆడి సంబురాలు చేసుకున్నారు. కెడెట్లకు పలు క్రీడా, పాటల పోటీలు నిర్వహించారు. సంగారెడ్డి బెటాలియన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న శిక్షణలో భాగంగా కెడెట్లకు రాజగోపాల్‌పేట ఫైరింగ్ రేంజ్ వద్ద ఫైరింగ్, గజ్వేల్ డిగ్రీ కళాశాలలో సిములేటర్ ఫైరింగ్ శిక్షణ ఇచ్చినట్లు క్యాంపు కమాండెంట్ లెఫ్టినెంట్ కల్నల్ మధుసూదన్‌రావు తెలిపారు.

గోల్కొండ, ఆర్ట్‌గ్యాలరీని సందర్శించిన వివిధ రాష్ట్రాల ఎన్‌సీసీ కెడెట్లు

# యుద్ధభేరిని విజయవంతం చేయాలి

యుద్ధభేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 18 : ఇందిరాపార్కు వద్ద నవంబర్ 5న తలపెట్టిన మాదిగల యుద్ధభేరి సభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ టీఎస్ జాతీయ వర్కింగ్ ప్రెస్‌డెంట్ గుర్రాలను శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు యుద్ధభేరి వాల్‌పోస్టర్‌ను సిద్దిపేటలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శివరాజ్‌తో కలిసి శ్రీనివాస్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో మాదిగలకు సామాజిక న్యాయం జరగాలన్నారు. జనాభా దామాషా ప్రకారం అన్ని రాజకీయ పార్టీలు సీట్లు కేటాయించాలని, లేకపోతే పోరాటాలకు సిద్ధంగా ఉండాలన్నారు. రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. యుద్ధభేరి సభకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో రాజేందర్, వెం కన్న, ఎల్లం, వెంకటేశ్, రాజమల్లయ్య, మహేశ్, ముత్తయ్య పాల్గొన్నారు.

# ఆర్టీసీ లక్కీడ్రా ప్రారంభం

సిద్దిపేట టౌన్, అక్టోబర్ 18 : బతుకమ్మ, దసరా పండుగ సందర్భంగా ప్రజారవాణా ఆర్టీసీ ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. పండుగ వేళ ప్రయాణికుల సౌకర్యార్థం సికింద్రాబాద్ నుంచి సిద్దిపేటకు 5 నిమిషాలకు ఒక బస్సును నడపడంతో పాటుగా బస్సులో ప్రయాణించిన ప్రయాణికులకు నగదు బహుమతి ప్రకటించింది. ఈ మేరకు ఆర్టీసీ ప్రకటించిన లక్కీడ్రా బుధవారం సిద్దిపేటలో ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిద్దిపేట ఆర్టీసీ డిపో మేనేజర్ సుఖేందర్‌రెడ్డి మట్లాడుతూ..దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ నిర్వహిస్తున్న లక్కీడ్రా ఈ నెల 30 వరకు కొనసాగుతుందని చెప్పారు. బస్టాండ్లు, ట్రాఫిక్ జనరేటింగ్ పాయింట్లలో ప్రత్యేకంగా డ్రాప్ బాక్స్‌లను ఏర్పాటు చేశామన్నారు. ప్రతి రీజియన్ కేంద్రంలో లక్కీ డ్రా నిర్వహించి, 10మంది విజేతలను అధికారులు ఎంపిక చేస్తారన్నారు. లక్కీ డ్రాలో గెలుపొందిన ప్రయాణికులకు రూ.11లక్షల నగదు బహుమతులను సంస్థ అందిస్తుందన్నారు. ప్రతి రీజియన్‌కు ఐదుగురు మహిళాలకు, ఐదు గురు పురుషులను ఎంపిక చేసి ఒక్కొక్కరికి రూ.9,900 నగదు బహుమతిని అందిస్తామన్నారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.